REGD NO. H 18

విడి ప్రతి 0-25 పై.

26-4-68 శుక్రవారం

బదరీ—కాశ్మీరు—కాశీ
యాత్ర 45 రోజులలో 20-6-68
తేదీనుండి రూ. 350/- లకే.
రామేశ్వర యాత్ర 30 రోజులలో
15-5-68 నుండి రూ. 225/- లకే
పూర్తి కాగలదు. మీ టిక్కెట్లు వెంటనే
రిజర్వుచేసుకోవచ్చును.
అన్నపూర్ణ యాత్రాసంస్థ
పొగతోట — నెల్లూరు.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 17

చూచి తరించండి
నెల్లూరు శ్రీలీలామహల్‌లో
26-4-68 శుక్రవారంనుండి
బ్రిడ్జి ఆన్ ది
రివర్ క్వాయ్
దాదాపు 20 అంతర్జాతీయ అవార్డుల
పొందిన ప్రపంచచలనచిత్రచరిత్రలో
వొక మైలురాయివంటిది చిత్రం.

ప్రదేశ్ కాంగ్రెస్ పరిస్థితి

## గాంధీభవనంలో ఉత్సవ విగ్రహాలు— బ్రహ్మానందనిలయంలో మూలవిరాట్టు!!

అనంతృప్తివర్గం నాయకులు ప్రతిపాదించగా కాకానిగారు తిరిగి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడుగా ఎన్నికకావడం చూచినతరువాత, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారిపట్ల అనంతృప్తివర్గం వైఖ

**మా హైదరాబాదు విలేఖరి**

రిలో ప్రధానమైన మార్పు వచ్చిందని చెప్పవచ్చును.

అనంతృప్తివర్గం నాయకులలో ప్రముఖులొకరు ఇటీవల ఈవిలేఖరితో సంభాషిస్తూ, తమపట్ల ముఖ్యమంత్రి ప్రవర్తన "చాలా సంతృప్తికరంగా" ఉందన్నారు. నూతన కార్యవర్గంలోనూ, ప్రదేశ్ ఎన్నికల సంఘంలోను వారికి చెందవలసిన మూడవవంతు స్థానాలు లభిస్తాయనీ, ఇక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి, రిటర్నింగ్ ఆఫీసర్ పదవికి తన ఇష్టమైన వారిని ఎవరిని నిర్ణయించుకున్నా తమకు అభ్యంతరంలేదనీ అసంతృప్తివర్గం భావిస్తోంది.

కాని ఇప్పటి పరిస్థితినిబట్టి చూస్తే అసంతృప్తివర్గం ముఖ్యమంత్రికి చాలాసన్నిహితమవుతున్నట్లు కనిపిస్తున్నది. కొంతకాలం తరువాత మంత్రివర్గంలో మార్పులు చేర్పులు వుంటాయనీ, అప్పుడు అసంతృప్తివర్గం నాయకులకు స్థానాలు లభిస్తాయనీ భావించబడుతున్నది.

ఏమైనా, కాకానిగారే తిరిగి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికకావాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం, ముఖ్యమంత్రి వర్గంలోనే పలువురికి నిరాశను, అసంతృప్తిని కలిగించింది. ముఖ్యమంత్రికి చాలా సన్నిహితులుగావున్న వి. బి. రాజు గారుకూడా కాకానిగారిని ఇప్పటి పరిస్థితుల్లో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి ఎన్నిక చేయించడం కాంగ్రెస్‌కు శ్రేయస్కరంకాదనీ, అలాచేస్తే కాంగ్రెస్‌లో యువనాయకత్వాన్ని పెంపొందించి,

—కొరవ 7 వ పేజీలో



వెంకటగిరి కళాశాల సహాయార్థం 28 తేది సాయంకాలం నెల్లూరు టవునుహాలులో నృత్యప్రదర్శనం ఇవ్వబోతున్న కుమారి నిర్మల.
నాట్యం చూడండి; కళాశాల ప్రయోజనాన్ని యధాశక్తి ఆశీర్వదించండి.

# జిల్లారాజకీయాలు—

## ఇరువర్గాలకూ నాయకుడు ముఖ్యమంత్రేనట!

### త్రిశంకుస్వర్గాన్ని సృష్టించుకోవాలని చంద్రశేఖరరెడ్డి— నాయుడు మినహా అందరితో సర్దుబాటుకావాలని సంజీవరెడ్డి

జిల్లా రాజకీయాలు స్తబ్దతను వదావంచలుచేసుకొని కొత్త చలనరూపం పొందాలనిచేసే ప్రయత్నం అప్పుడప్పుడు కనపించడంపరిపాటి. నెల్లూరులో కదలిక ఏమీ లేదుకాని, హైదరాబాదులో ఏదో గుసగుసలు జరిగినట్లున్నాయి. పూర్వనువాసి అయిన చిన్నవ వర్గానికి ఈ సమావేశాలు, సంప్రదింపులు, చర్చలు, తలపోతలు, తలంపులు కొత్తేమీకాదు. వీటివల్ల కలుగుతున్న ఫలితం ఏమీలేకపోయినా, ఇలాంటి సమావేశాలు – చర్చలు వీరినియింకా ఒకటిగా వుంచడంవరకైనా వుపయోగపడుతున్నవని చెప్పకతప్పదు.

ఇప్పుడు జిల్లారాజకీయాల్లో కొత్త సమస్యలేమీలేవు. జి. ప. ఛెర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి ఒక్కడే కనపడుతున్న పెద్దసమస్య. ఈసమస్య యీనాటిదికాదు; కొత్తదీగాదు. చాలకాలంనుండి నానుతున్నది; క్రిందమీదవడుతున్నది. అసలు లోతుగా పరిశీలిస్తే పట్టుకొని వూగులాడదంతవు, చంద్రశేఖరరెడ్డిగారి సమస్య తేలని సమస్యేమీకాదు. తేలిపోయిన సమస్యను పట్టుకొని ఇప్పుడుగుంజుకుంటున్నారేమోననిపిస్తుంది. ఈ తవ్వుగుంజుకునేవాళ్ళలో ఏమీలేదేమోనని; వారికి అలాంటి అభిప్రాయం కలిగించడంలోనే వున్నదేమోననిపిస్తుంది. దీన్ని అటో ఇటో తేల్చుకోడం మంచిదని అవర్గంలోనివారు అప్పుడప్పుడు అనుకుంటుంటారు; వ్యక్తిగతంగా ఆలోచిస్తుంటారు; సమష్టిగా చర్చించుకున్నదిలేదు; ఒక నిర్ణయానికి వచ్చిందిలేదు. వీళ్ళమూగసైగలు, దాగుడుమూతలు చూస్తుంటే నాటకీవాడికి అనిపిస్తుంటుంది – కాముగా దూరం చేసుకోవడం వీరికి యిష్టంలేదు; తానుగా పోయానిపించుకోవడం ఆయనకు యిష్టంలేదు. దీంతో యిద్దరూ దాగుడుమూతలాడుకుంటున్నారు; ఒకర్నొకరు మోసంచేసుకుంటున్నారు.

చిన్నపవర్గంలో చంద్రశేఖరరెడ్డిగారి స్థానం విశిష్టమైనది, వున్నతమైనది. ఆ వర్గానికి ఆయన శివగిరి. ఆయనలో శక్తి వుండివుంటే, సమర్థతవుండివుంటే, దాక్షిణ్యంవుండివుంటే, ఆ వర్గానికి ఎదురులేని నాయకత్వం వారిది. జిల్లాలో, రాష్ట్రంలోకూడా ఒకరు ఆయనమీద ఆధారపడవలసిందేగాని, ఒకరిమీద ఆధారపడవలసిన అవసరం వుండివుండేదికాదు. అలుపు జిల్లామంత్రిగారినికూడా తన గుప్పిటిలో పెట్టుకొని వుండవచ్చు. అంతటి హూపులో, అంతటి అనుకూలమైన వాతావరణంలో ఒక్కసారి పిడుగుపాటుగా ప్రకాశించినవాడు. అకస్మికంగా రాష్ట్రరాజకీయాకాశంలో తళుక్కుమన్నవాడు. ఆ లోపం, బలహీనత ఆయన వ్యక్తిత్వంలోనే వుందోఏమో, ఆస్థానాన్ని నిల్పుకోలేకపోయాడు. ఎన్ని కారణాలు



'నాయుడు మినహా' అంటున్నారు జంటనాయకులు—మరి వీరేమంటారో?

చెప్పినా, ఎందరిమీద ఆరోపణలుచేసినా, ఎంత సమర్థించుకున్నా అనుచరత్వంతప్ప, నాయకత్వపు పొత్తు తనదికాదనిపించుకున్నాడు. దానికి ఒకరిని నిందించిలాభం లేదు, ఒకరిమీద ఆయాసపడి ప్రయోజనంలేదు. రాజకీయాలలో నిల్పుకోగలిగితేనే, భద్రపరచుకోగలిగితేనే నాయకత్వం కాని; ఇంకొకరు కాపాడేదికాదు. ఈనాడు జిల్లాలో ఆయనస్థితి స్వయంకృతమేకాని, అన్యకృతంకాదు. ఇది నాటకీయాలిపాదుం.

చంద్రశేఖరరెడ్డిగారిలో ఎప్పుడు మార్పువచ్చిందో, ఎందుకువచ్చిందో వెతుకబోయి ఆరాతీస్తే ఆధారాలు దొరకకపోవుగాని, అది అనవసరం. కాని ఇందులోకూడా ఆయన హుందాగా వ్యవహరించలేదనే అనిపిస్తుంది. తాను తన వర్గంలోనే వుండదలచుకుంటే, తనవర్గంవారితో విభేదాలు వచ్చినవుడు నిష్కపటంగా నిర్మొగమాటంగా వారితో చర్చించి పరిష్కరించుకోవలసింది. ఆ ప్రయత్నం విఫలమైనప్పుడు స్పష్టంగాచెప్పి విభేదించి దూరం కావలసింది. అదీ చేయలేదు, ఇదీచేయలేదు. పైగా, అంతరంగికంగా ఒకరకంగా, బహిరంగంగా ఇంకోవిధంగావ్యవహరించి–అది బయటపడేంతవరకు అహంకాలం దాటిపెట్టి; అనుమానాలకు అపవాదులకు విమర్శలకు అస్కారం కల్గించుకొన్నాడు శ్రీ చంద్రశేఖరరెడ్డి. ఈ అవసరం ఆయనకు ఎందుకు కలిగిందో, ఈ వక్రపుమార్గాన్ని ఆయనఎందుకుఅనుసరించవలసివచ్చిందో, ఈ దుర్గతి ఆయనకెందుకువట్టిందో అర్థం కాదు. ఈనాటికీ ఆద్వంద్వధోరణిని వారు వీడకపోవడం ఆశ్చర్యమే కల్గిస్తున్నది.

చిన్నపవర్గంలో కూడా వువవర్గా

—కొరవ 7 వ పేజీలో

★★ తగ్గింపు ధరలు ★★
22-4-68 మొదలు
కంచి—ఆరణి—కుంభకోణం—ధర్మవరం పట్టుచీరెలకు
నూటికి 10 రూ. తక్కువ.
బెనారస్ చీరెలకు 15% తక్కువ
నూలు—జరీ చీరెలమీద 3% తక్కువ
పెంచి తగ్గించడంకాదు.
పట్టుధరలు తగ్గినందువలన
యిదివరకటి ఫిక్సెడు ధరలమీద
వాస్తవమైన తగ్గింపు.
రాయవరపు శంకరయ్య & సన్సు
ట్రంకురోడ్డు—నెల్లూరు.
ఫోన్ : 138.

